తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
26 ఏప్రిల్ 2025
సంపుటి : 2
సంచిక : 289
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## శాంతిభద్రతలపై రాజీలేదు

**డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**



కాకినాడ,**(తరంగాలు)** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలోముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

- మిగతా 2లో పేజిలో

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



హైదరాబాద్,ఏప్రిల్2**(తరంగాలు)**: హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల



డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.

- మిగతా 2లో పేజిలో

## కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

**హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం**
**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్,ఏప్రిల్25**(తరంగాలు)** వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీలను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై

మిగతా 2లో

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 25**(తరంగాలు)** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు.

- మిగతా 2లో పేజిలో



## వరుసగా రెండోరోజూ అదేపరిస్థితి



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



నెల్లూరు,ఏప్రిల్ 25**(తరంగాలు)** సినిమా పరిశ్రమనుంచి పవన్ తప్ప ఎవ్వరూ పహల్గామ్ బాధితుల ఇళ్లకు వెళ్లలేదు. కానీ, హీరోయిన్ అనన్య నాగళ్ల మాత్రం నెల్లూరు కావలిలో ఉన్న మధుసూదనరావు ఇంటికి వెళ్లింది. మధుసూదనరావు కుటుంబసభ్యుల్ని పరామర్శించింది. మధుసూదనరావు పార్థివదేహానికి నివాళులు అర్పించింది. అనంతరం అక్కడే

మిగతా 2లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

- మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



సిద్దిపేట,**(తరంగాలు)** వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు.

మిగతా 2లో



## పాక్ హ్యాకర్ల పన్నాగం

**ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్**

న్యూఢిల్లీ,ఏప్రిల్25(తరంగాలు) హల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను

2లో

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463
శనివారం 26-4 -2025

# ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ (తరువాయి)

క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు.



మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలి గిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవా లన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు.

# శాంతిభద్రతలపై రాజీలేదు

కూటమి ప్రభుత్వ నాయకుల మంతా సమన్వయంతో.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టు-మిషన్లు పంపిణీ చేశారు. పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు- మంజూరు చేశామన్నారు. 30 పడకల ఆస్పత్రిని 100 పడకలకు పెంచుతున్నట్లు- చెప్పారు.

# వరుసగా రెండోరోజూ అదేపరిస్థితి

ముంబై,ఏప్రిల్25:భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారాంతం శుక్రవారం)రెడ్ లో ముగిశాయి. మార్కెట్లు- నష్టాలతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. నిఫ్టీ 207.35 పాయింట్లు నష్టపోగా, సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమైంది. అయితే, ఇవాళ ఐటీ స్టాక్స్ మెరుగ్గా రాణించడం విశేషం. ఐటీ- మినహా, మిగతా అన్ని రంగాలలో.. మీడియా, మెటల్, పీఎస్ యూ, -టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 2 నుంచి 3 శాతం క్షీణించాయి. బిఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2.5 శాతం నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, టెంట్ నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. లాభపడిన వాటిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీ-సీఎస్, -టె-క్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఉన్నాయి. కొత్త డెరవేటివ్ సిరీస్ మొదలైన మొదటి రోజు మార్కెట్లు- బలహీనంగా ముగిశాయి. ప్రధానంగా భారత్ - పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మార్కెట్లో నష్టాలు కనిపించాయి.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ (తరువాయి)

కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



శ్రీనగర్,ఏప్రిల్ 25 పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను.

జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండిం చాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు.

పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రం గానికిసంబంధించినవారిని కలుసుకున్నారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం





భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# పాక్ హ్యాకర్ల పన్నాగం

(మొదటి పేజీ (తరువాయి)




కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ-మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ-ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ-మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలుస్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయంలోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు- తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

(మొదటి పేజీ (తరువాయి)

ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఎన్నిసార్లు అబద్ధాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# సింధు జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

## మోడీ లక్ష్యంగా హఫీజ్ ప్రేలాపనలు


లాహోర్,ఏప్రిల్ 25 పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలా పనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు- గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్



వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉనాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

# బిఆర్ఎస్ పార్టీ నూతన గద్దె,జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.**



పాలేరు ఆర్సీ, 25ఎప్రిల్,(తరంగాలు). పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మం డలం, మంగలితండా, ఈశ్వర మాదారం, రాజపేట బజార్ గ్రామాలలో నూతన ంగా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ దిమ్మె ,పార్టీజెండాను ఆవిష్కరించారు కందా ళ ఉపేందర్ రెడ్డి , మాట్లాడుతూ .బిఆర్ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్, ఏల్కతుర్తి లో జరిగే రజితోత్సవ సభకు భారీ ఎత్తున గ్రామఅధ్యక్షుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున జనం తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షు కార్యద ర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ నాయకులు మాజీ సర్పం చులు ,ముఖ్య నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





గణపురం, ఏప్రిల్ 25 తరంగాలు: గణపురం మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్, అక్షరాభ్యాస కార్యక్రమాలను అంగన్వాడి టీచర్ రేగూరి సరోజన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడబ్ల్యుఓ మల్లేశ్వరి సూపర్వైజర్ లక్ష్మీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు ఆరు సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మలేరియా పై అవగాహన ర్యాలీ




గణపురం, ఏప్రిల్ 25 తరంగాలు: మలేరియా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో శుక్రవారం మం డల కేంద్రంలో మలేరియా పై అవగా హన ర్యాలీ నిర్వహించారు. మొదట ఆసుపత్రిలో మలేరియా పై అవగా హన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మలేరియా బారిన పడిన సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారిణి అనూష వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సాయి సుచరిత సూపర్వైజర్ రాజేశ్వరి స్టాఫ్ నర్సులు సరిత సుప్రియ ల్యాబ్ టెక్నీషియన్ రజిత హెల్త్ అసిస్టెంట్ వేణు ఏఎన్ఎంలు వినోద జ్యోతి శ్రీలత సుజాత రజిత లతోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం..

**నూతన ఆర్ఓఆర్ చట్టం – 2025", గొప్ప వేదిక**

**సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**రెవెన్యూ సదస్సు వేదికగా పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళి**

**చారిత్రాత్మకమైన గొప్ప చట్టం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం**

**క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం**

**నారాయణపురం, బెరువాడ గ్రామాల భూ సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తాం**

**మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**





కేసముద్రం, ఏప్రిల్ 25, (తరంగాలు)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు శు క్రవారం మహబూబాబాద్ , కేసముద్రం మండలల రైతు వేదికలలో , జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని, సామాన్య ప్రజలకు క్షేత్రస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెంద కపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నా రు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల లో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం జరుగుతుందన్నారు, నారాయణపురం, బెరువాడ గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని, అవసరమైతే ముఖ్యమంత్రి తో స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు,గత ధరణి వ్యవస్థ నిర్లక్ష్యం వలన అనేక మంది రైతులు ఇబ్బందుల పాలు అయ్యారని, ప్రస్తుత చట్టం ద్వారా క్షేత్రస్థాయిలోనే భూ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి అధికారు లు సిద్ధంగా ఉన్నారని మే జూన్ నెలలో పూర్తిస్థా యిలో భూభారతి చట్టం అమలులోకి రానుందని తెలిపారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారని గుర్తుకు చేశారు, తన వద్దకు వచ్చే సమస్యలు 80% భూ సమస్యలు మాత్రమే ఉండేవని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వం మంత్రివర్గం తీసుకున్న గొప్ప చారిత్రాత్మకమైన నూతన భూభారతి చట్టం అని అన్ని సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుందని అన్నారు,

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది. గత ధరణిలో రెవిన్యూ అధికా రులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు, ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. గ్రామ, మండల, డివిజనల్ స్థాయి, జిల్లాస్థాయి లలో దరఖాస్తులను పరిశీలించి ఎవరి పరిధిలో ఉంటే వారే పరిష్కరించడానికి కోసం నూతన చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించు కోవడం జరుగుతుందని అన్నారు, ఎవరికి కేటాయి ంచిన సమయాలలో వారు పక్కాగా సమస్య పరిష్కరి ంచాలన్నారు, విప్లవాత్మకమైన ఈ పథకం ద్వారా సామాన్య రైతు ప్రతి ఒక్కరు న్యాయమైన ఉచిత సేవలను త్వరితగతిన పొందుతారని సూచించారు, రానున్న రోజుల్లో ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా ముందు కు వెళ్లడం జరుగుతుందని అన్నారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రైతులు వెంకన్న, యాకూబ్ రెడ్డి, తదితరులు భూ సమస్యల పరిష్కారం కోసం అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ సమాధానం ఇచ్చారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసి ల్దార్ రాగం ఎర్రయ్య, ఎంపిడిఓ క్రాంతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, ఏ ఓ వెంకన్న, పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, ధనసరి పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ అల్లం నాగేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభోత్సవం

**బనిశెట్టి విజయ వెంకటేష్ అభినందించిన ఎమ్మెల్యే,**

**యువత ప్రతి సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలి,**



కేసముద్రం, ఏప్రిల్ 25, (తరంగాలు)పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీసెస్ సొసైటీ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం, కేసముద్రం మార్కెట్ బజారు లో చలివేంద్రం ఏర్పాటు చేయగా దాన్ని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు, పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ సేవా కార్యక్రమాలు చేయడం అభినందిస్తూ ఆశీర్వాదకరమని ఎండాకాలంలో ప్రజల, ప్రయాణికులు రైతులకు,దాహం తీర్చడం మంచినీరు అందించడం అభినందనీయమని చాలా సంవత్సరాలుగా వీరు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారంటూ వీరిని అభినందించారు దీవించారు, యువత ప్రతి గ్రామాల్లో ప్రతి సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు ప్రయాణికులకు దాహం చలివేంద్రం ఏర్పాటు చేయాలని వారు యువతకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, అధ్యక్షతన జరగగా,ఆర్టిఓ నెంబర్ రావుల మురళి,పిసిసి సభ్యులు దసరా నాయక్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జెడ్పిటిసి సురేందర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పోకల శ్రీనివాస్,పాస్టర్స్ పుల్లెంల శ్రీధర్ జాన్ వెస్లీ. జోసెఫ్ విక్టర్ పాల్, సరల, తదితరులు పాల్గొన్నారు..

# ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి**

**మండల కేంద్రంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ**

**ఎన్టీఆర్ సెంటర్ లో మృతులకు ఘన నివాళి**



గణపురం ఏప్రిల్ తరంగాలు: జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై టెర్రరిస్టుల దాడి అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు ఎన్టీఆర్ సెంటర్ లో కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మార్త రమణయ్య, దూలం కుమారస్వామి గౌడ్, బోనాల శంకర్, మామిండ్ల చంద్రమౌళి గౌడ్, మచ్చిక లక్ష్మీ నారాయణ గౌడ్, వడ్లకొండ చేరాలు గౌడ్, దాసరి చంద్రమౌళి, రతన్ సింగ్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన




కేసముద్రం, ఏప్రిల్ 25, (తరంగాలు)

కేసముద్రం ఏప్రిల్ 25: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మంగారి గుడి తండాలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోర బాలికలకు బాల్యవివాహాలు,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన ఐసీపీఎస్ నరేష్ మాట్లాడుతూ.. పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ.. అమ్మాయిలు, అబ్బాయిల పెళ్లి వయస్సు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుక్త వయస్సు బాలికలు, తల్లులు,అంగన్ వాడీ టీచర్స్ బి. జ్యోతి, ఈ. రాజమణి,జె.లలిత, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

## వాంకుడొత్ తరుణ్ నాయక్..



కేసముద్రం,ఏప్రిల్ 25, (తరంగాలు) వరంగల్లో 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కేటిఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ .. పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు తరుణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల అమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బిఅర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27న వరంగల్ లో జరిగె బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజల గుండె ధైర్యమే ఈ గులాబి జెండా అన్నారు...

# ఉగ్ర దాడిలో చనిపోయిన కుటుంబాలకు ప్రగడ సానుభూతిని తెలిపిన

## నర్సింహులపేట మండల ముస్లింలు



నర్సింహులపేట ఏప్రిల్25 తరంగాలు నర్సింహుల పేట మండల కేంద్రంలో మహబూబియా మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన హిందూ, ముస్లిం,క్రిస్టియన్ ముస్లిం సోదరుల కుటుంబాలకు తమ ప్రగడ సానుభూతిని నర్సింహులపేట ముస్లింలు తెలియజేస్తూ ఉగ్రవాదానికి పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఖాజామియా మాట్లాడుతూ ఉగ్రవాదానికి కులము,మతం అంటూ ఉండదని, హింసకాండే దానికి ప్రధానమని కాశ్మీర్ లో చనిపోయిన వాళ్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కాదని, మానవులని " మానవత్వం" ఉన్న వాళ్లందరూ ఈ చర్యలను తీవ్రంగా ఖండించాలి అన్నారు. దేశంలోని ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అడ్డుకోవాలని శాంతితో సహనముతో మెలగాలని దేశ ముస్లింలందరికి పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదానికి పాకిస్తాన్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మొలిసాబ్ ,మజీద్ సదర్ జోహార్, మైనుద్దీన్, సర్వర్ పాషా, ఇమ్రాన్ ఖాన్, మై పాషా, మున్వర్, ఇబ్రహీం, తహర్ సాబ్, జాఫర్, అఫ్జల్,నహీమ్ పాషా అన్వర్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రమూఖలపై సర్జికల్ స్ట్రైక్ జరగాలి

## డాక్టర్ కందుల నాగరాజు




మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (తరంగాలు) పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మానుకోటలో భారత్ వికాస్ పరిషత్ మరియు నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కొవ్వత్తులతో జోహార్ అమరవీరులకు అనే నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు.

నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఈ ఉగ్ర దాడికి మన దేశంలో ఉన్న కొన్ని తీవ్రవాద ప్రేరేపిత శక్తులు పాకిస్తాన్ ఉగ్ర వాదులతో చేతులు కలిపి కాశ్మీర్ యొక్క పర్యాటక రంగాన్ని మరియు అస్తిత్వాన్ని దెబ్బతీయడానికి దాడులు చేయిస్తున్నారని, ఈ దాడి చేసిన వారిని మరియూ ఈ దాడికి సహాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, పాకిస్తాన్ ఉగ్రమూఖలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని యాత్రికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.

విశ్రాంత సైనికుల సంక్షేమ సంగం ప్రధాన కార్యదర్శి కొమ్ము కేశవరావు మాట్లాడుతూ పహల్గాం అనేది వేరే దేశంలో లేదు మన దేశంలో ఒక అంతర్భాగమని భారతీయులందరూ ఐక్యంగా ఉండి ఈ దాడికి నిరసన తెలపాలంటు, విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరారు.

సఖీ మండలి సభ్యులు సునీత పున్నం చంద్ మల్పాని గారు మాట్లాడుతూ దాడి లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు.

ఈ ర్యాలీలో నేతాజీ సేవాసమితి సభ్యులు లక్ష్మణ్,వివేక్, గంగాధర్, మైస రోహిత్, సామ శ్రీనివాస్, భవిరిశెట్టి శ్రీనివాస్ ,భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ బాధ్యులు నాగేందర్,ప్రభాకర్ రెడ్డి,జయ ప్రకాశ్ ,ఆవుల శ్రీనివాస్,విశ్వనాథం, పున్నం చంద్, భూపాల్ రెడ్డి,మరియు సఖి మండలి మహిళా మూర్తులు పద్మ, ఆర్తీ , మంగ, జ్యోతి, రాజశ్రీ, కోమల్ , విష్ణుకాంత, మంజు ,సుమారు 70 మంది పాల్గొన్నారు.

# గుగులోత్ వీరునాయక్ అద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం..

## వీరు నాయక్ ను ప్రశంసించిన కమిషనర్..





కేసముద్రం,ఏప్రిల్ 25, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లో ఉప్పరపల్లి రోడ్డు లో మాజీ ఎంపీటీసి, బీఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన విధానం అని ,వీరు నాయక్ ను ప్రశంసించారు.వేసవి కాలం లో వాహనదారులకు ,ప్రయాణికులకు ఎంతో మందికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రంఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధనసరి సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి,మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, వినోద్ రాజు టౌన్ మాజీ ఉప సర్పంచ్ భద్రు నాయక్,రాజేష్,రుద్ర శ్రీకాంత్, భీమా వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్ సంతోష్ జవాన్ సుంచు శ్రవణ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హై-రిస్క్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ విజయవంతంగా నిర్వహించిన యశోద హాస్పిటల్స్ బృందం




వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 25, తరంగాలు:అధునాతన వైద్య నైపుణ్యంతో హై రిస్క్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ వియజయవంతంగా పూర్తి చేసినందుకు తమ వృత్తి పట్ల గర్వంగా ఉన్నట్లు యశోద హాస్పిటల్స్ వారు తెలిపారు. ఈ ట్రాన్స్ ప్లాంట్ విజయవంతం కావడానికి కేవలం వైద్య నైపుణ్యం మాత్రమే కాకుండా మనుషులలో ధైర్యం,స్ఫూర్తి మరియు ప్రేమ కూడా కారణమని అన్నారు.డాక్టర్ అరుణ్ పొన్న- కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ మరియు కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్, పేషేంట్ ప్రాణాలను నిలబెట్టే ట్రాన్స్ ప్లాంట్ చేయడానికి నాయకత్వం వహించారు. అత్యంత క్లిష్టమైన ట్రాన్స్ ప్లాంట్ కేసులను నిర్వహించడానికి ఆయన కెనడాలో శిక్షణ పొందారు.

తీవ్రమైన ఊబకాయం, రెండు కాళ్ల పక్షవాతం, పల్మనరీ ట్యూబర్క్యులోసిస్, హెపటైటిస్ సి మరియు లో-గ్రేడ్ సార్కోమా వంటి అనేక ఆరోగ్య సమస్యలతో పోరాడిన గ్రహీత, రెండు సంవత్సరాలకు పైగా అనేక సవాళ్లతో కూడిన చికిత్స పొందుతున్నారు. అనేక వ్యాధులు, శస్త్రచికిత్స వలన ఎదురయ్యే సమస్యలు ఉన్నప్పటికీ, ఎదురయ్యే అన్ని పరిస్థితుల గురించి నిర్ధారణ తర్వాత కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ నిర్వహించాలనే దృఢ నిర్ణయం తీసుకోవడం జరిగింది.సాధారణ ట్రాన్స్ ప్లాంట్ కంటే ఈ కేసు ప్రత్యేకమైనది ఎందుకంటే ఈ ట్రాన్స్ ప్లాంట్ భార్య, భర్తల మధ్య ప్రేమను, బంధాన్ని కూడా వ్యక్తపరుస్తుంది. కిడ్నీ గ్రహీతకు ఆయన భార్య ప్రేమతో కిడ్నీ దానం చేశారు. పీసేంట్ యొక్క జీవితాన్ని మార్చే నిస్వార్థమైన ప్రేమకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. ఈ ట్రాన్స్ ప్లాంట్ ప్రక్రియ కోసం అత్యంత జాగ్రత్తగా ప్రణాళిక సిద్ధం చేసుకుని, వివిధ వైద్య బృందాలతో కలిసి నిర్వహించి విజయవంతమైన పలితం సాధించారు.ఈ కేసు కేవలం వైద్య రంగంలో సాధించిన ఘనత గురించి మాత్రమే కాదు, మానవ సంకల్పం, బందాల గురించి కూడా. తిరిగి కోలుకోగలను అనే పేషెంట్ ఆశ, నమ్మకం, అచంచలమైన ప్రేమతో ఆ నమ్మకాన్ని నిలబెట్టిన దాతల కథ ఇది" అని డాక్టర్ అరుణ్ పొన్న అన్నారు. మా పరిమితులను అధిగమించి చేసిన ఈ ట్రాన్స్ ప్లాంట్ పేషెంట్ ఆరోగ్య సంరక్షణలో యశోద హాస్పిటల్స్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. హై-రిస్క్ ట్రాన్స్ ప్లాంట్ కేసులను అత్యంత క్లినికల్ గా, ఖచ్చితత్వంతో నిర్వహించడంలో మా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. "ఈ అద్భుతమైన ప్రయాణంలో మేము భాగమైనందుకు గర్విస్తున్నాము,




యశోద హాస్పిటల్స్ గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్ పెట్, హైటెక్ సిటీ) 4 వేల బెడ్స్ కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అదునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు, చురుకైన నాయకత్వం, బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది. అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్, సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ, సబ్ స్పెపాలిటీలో అధునాతన రోగనిర్ధారణ, చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం, అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్ లో 4000 బెడ్స్ సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని వారు తెలిపారు.

# 27 మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



కేసముద్రం,ఏప్రిల్ 25, (తరంగాలు)కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ అడ్మిషన్ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల 27వ తేదీ ఆదివారం రోజు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలియజేశారు ఉదయం 10:00 నుండి 12 గంటల వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు 8 9 10 తరగతులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులు మీ సేవా కేంద్రం నుండి హాల్టికెట్లను పొంది పరీక్షకు సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారుhttps%:/ /<‘Çs %www.telanganams .cgg.gov.i డౌన్లోడ్ చేసుకోగలరు..

# కాశ్మీర్ లో ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా జాతీయ జెండా పట్టుకొని నినాదాలు



నర్సింహులపేట ఏప్రిల్. 25 తరంగాలు హిందువుల పై జరిగిన దాడిని ఖండిస్తూ పవిత్ర శుక్రవారం రోజున మధ్యాహ్నం మండల కేంద్రం లోని మస్ జిదే మహబూబియా మసీదు లో ప్రత్యేక ప్రార్థనలు చేసి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసిన నర్సింహులపేట మండల ముస్లిం సోదరులు

జమ్మూ కాశ్మీర్ లో మంగళవారం హిందువుల పై జరిగిన ఈ దాడి సందర్భంగా ఎండి కాజా మియా మాట్లాడుతూ కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి చర్యలు జరిపిన ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేద్రం వెంటనే చర్యలు తీసుకొని దీనికి కారణమైన వారిని కఠినం గా శిక్షించాలని అన్నారు. మేము భారతీయ ముస్లింలము దాడికి ఇండియన్ ముస్లింలకు సంబంధం లేదని, జాతీయ జండాను ఎత్తి మేరా భరత్ మహాన్, భారత్ మాతా కీ జై అంటూ నల్ల బ్యాడ్జిలు పెట్టుకొని నిరసన తెలియజేస్తూ, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, మసీదు కమిటీ చైర్మన్ మహ్మద్ జాహూర్, వైస్ ఛైర్మెన్ మహ్మద్ ఇషాకుద్దీన్, కోశాధికారి మై పాషా, మొలిసాబ్ నయీమొద్దీన్, అన్వర్, నయింపాషా, మైనొద్దీన్, మున్వర్, శంషొద్దీన్, అంజద్, ఇమ్రాన్, రఫీ, సర్వర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

## ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్





ఖమ్మం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 25(తరంగాలు) ఖమ్మం:

ఏప్రిల్ 27న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్.యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు,7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు,స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్.యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు.

ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని,ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని,ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్.యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 25(తరంగాలు) ఖమ్మం: ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (పి జి ఈ జె ఏ సి) ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి,పిఆర్సి వెంటనే అమలు చేయాలి,ఉద్యోగుల ఐక్యత వర్థిల్లాలి,ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని,ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు.జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు.30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేద నకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లడిన ఉద్యోగులకి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశాక 5 డీఏ లు పెండింగ్ ఉన్నయి.ఉమ్మడి రాష్ట్రము లో 2 డీఏ లకి మించి ఎప్పుడు పెండింగ్ లో లేవు.ఉద్యోగుల లో 95% పేదరికములోనే ఉన్నారని జీతం మీదనే వాళ్ళు బ్రతుకుతున్నారని వాళ్ల సంక్షేమం కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని మారం జగదీశ్వర్ కోరారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వా నికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవు తుందని మారం జగదీశ్వర్ అన్నారు.ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డియర్నెస్ అలవెన్స్ (డీఏ) చెల్లింపు,బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని,కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు,ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని,వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘ ం త్వరగా టీ జీ ఈ జెఎసి తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయో గ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.నెలకి 650 కోట్లు బకాయిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటకీ ఒక్క రూపాయి ఇవ్వలేదు ఏప్రిల్ మాసం నుండి సప్లిమెంటరీ బిల్స్ ఉండవు అన్నారు.అది అమలు కావడం లేదు.హెల్త్ కార్డులు మీద ఎన్ని సార్లు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు,పైగా రీయింబర్స్మెంట్ అంటల్ ఫర్ ది ఆర్డర్ ఇచ్చారు.ఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి,ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మే 4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు.ఈ కార్యక్రమంలో

రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి, చావా రవి, శ్యామ్,శోభన్ నాయక్,నయీం పాషా,ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు,కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు,యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు,రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్,టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామిటిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్,టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్,తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య,గోపి చంద్, పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య,డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్,ఎస్.టి.ఎఫ్ జి.యాదగిరి,ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు,తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు,టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు,ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే. మన్సూర్,టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్,టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలుఉషశ్రీ, శ్రీదేవిటి.జి. పి.ఆర్.టి యు,దిగుమర్తి శిరీష,మట్ట శ్రీనివాసరావు,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు,వెంకటరమణ,అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు,ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు,ఐ.కె.పి.జె.లక్ష్మణరావు,వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని,పద్మ ,రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి,విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే.రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా జైలును సందర్శించిన

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్



నల్గొండ ఆర్సీ ఏప్రిల్ 25, తరంగాలు:నల్గొండ జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం అయన నల్గొండ జిల్లాకేంద్రం లోని జిల్లా జైలును సందర్శించారు.జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాన్ని అన్నిటిని పరిశీలించారు.అదేవిధంగా ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లు తెలిపారు.జైలులో సౌకర్యాలన్నీ పరిశీలించడం జరిగిందని,అన్ని బ్యారక్స్ ను పరిశీలించానని,అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాలగురించి ఖైదీలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని,జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా,నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని,ముఖ్యంగా ఖైదీలకు భోజనం,ఇతర సౌకర్యాలు బాగున్నాయని,వంటగది బాగుందని,జైలులోఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు.ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని తెలిపారు. నియమ ,నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలు ,సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర వివరాల ను తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు .జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు.అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రులద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.

వీరి వెంట అడిషనల్ ఎస్పీ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డి.ఎస్.పి శివరాంరెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్



జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 25,(తరంగాలు): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిల్పురు మండల బిసి సెల్ అధ్యక్షులు బాలరాజు బామర్ది సాంబరాజు-ప్రత్యూష ల రిసెప్షన్ కి షోడశపల్లి గ్రామానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్లూరి మౌనిక,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య,నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్,ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్ బిక్షపతి,చిల్పురు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి, రాజశేఖర్, తాటికొండ సంపత్ యాదవ్,భాగ్య,స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ నిత్యవసర సరుకులు అందజేత



నర్సింహులపేట ఏప్రిల్ 25 తరంగాలునర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో దేశాపాక యాకయ్య మరణించారు. శుక్రవారం వారి కుటుంబానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పార్టీ మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో. కొండ్రెడ్డి విజయ ఎల్లారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండాగాని వెంకన్న, కొత్త నర్సింహ రెడ్డి,మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, తోకల వెంకట్ రెడ్డి, ఉప్పుల శీను కుదుర్ల నాగరాజు దేశపాక ఆంజనేయులు, దారిల్లిరమేష్, దేశపాక కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## అమ్మ అమృతుల్య,అల్లం,బెల్లం,టీ స్టాల్ ప్రారంభించిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 25(తరంగాలు) ఖమ్మం,వైరా: మున్సిపాలిటీ పరిధిలోని తల్లాడ రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా గార్లపాటి ప్రశాంత్ నూతనంగా స్థాపించిన అమ్మ అమృతుల్య స్పెషల్ ఆర్గానిక్ బెల్లం టీ,టీ స్టాల్ ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పెషల్ ఆర్గానిక్ బెల్లం టి ఆరోగ్యానికి ఎంతో మంచిది అని వైరా పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన టీ అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రశాంత్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఆరోగ్య కరమైన టీ సేవించి ప్రశాంత్ వ్యాపార అభివృద్ధికి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరెడ్డి,సీతారాములు,పమ్మి అశోక్ సత్తెనపల్లి నర్సింహారావు,విసనపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో నిలువు దోపిడీ

**– బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



పాలేరు ఆర్సీ, 25ఏప్రిల్ ( తరంగాలు) : . పాలేరు నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు రక రకాలుగా కొర్రీలు పెడుతూ, ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే, మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై క్వింటాకు ఐదు నుండి ఏడు కేజీల తరుగు తీస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన పలు అంశాలు ప్రస్తావించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు లో మిల్లర్ల పెత్తనం చెలాయిస్తూ రైతులను నూకల పేరుతో ఇష్టం వచ్చినట్టు తరుగు తీస్తూ ఉండటంతో రైతుల కంట్లో కన్నీరు చూడవలసి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ట్రక్కు షీట్ అందచేయవలసి ఉన్నప్పటికీ, అధికారులు దీనికి విరుద్ధంగా మిల్లర్లు చేతిలో పెడుతున్నారని తెలిపారు. దీనినే అదునుగా భావించిన మిల్లర్లు నిలువు దోపిడి చేయటంతో రైతుల పాలిట శాపంగా మారుతోందని దుయ్యబట్టారు. కాటాలు పూర్తి కాగానే ట్రక్కు షీట్ ఒక్క రైతుకు ఇవ్వడం లేదు. హమాలీ ఖర్చు కూడా రైతుల నుంచి వసూలు చేస్తూ, వాటిని రైతుల ఖాతాలో జమ చేయకుండా మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటి అయినా జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇసుక అక్రమ డంపు స్వాధీనం..



పాలేరు ఆర్సీ 25 ఎప్రిల్ (తరంగాలు ) తిరుమలా యపాలెం, ఇసుకను అక్రమం గా డంపు చేసి సొమ్ముచేసు కుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని తిరుమల ాయపాలెం తహసీల్దార్, మం డల ఎస్సై జగదీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాలాజీ నగర్ తండా గ్రామపంచా యతీ పరిధి రమణతండాలో అక్రమంగా నిల్వఉంచిన ఇసుక రాసులను పరిశీలించి స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక సహజ సంపద అని, దానిని ఎవరైనా అక్రమంగా నిల్వచేసి సొమ్ము చేసుకోవాలని చూస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ దాడిలో సుమారు 50ట్రిప్పుల ఇసుక స్వాధీనపరచుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



మహబూబాబాద్ బ్యూరో ఏప్రిల్.25, (తరంగాలు) ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ 2008 నుండి ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజల లో మలేరియా నివారణ పైన అవగాహన కల్పించి వివిధ శాఖల సమన్వయంతో పునరంకి తులై ప్రపంచవ్యాప్తంగా మలేరియాని నిర్మూలించా లన్నారు. భారతదేశంలో 2030 సంవత్సరం వరకు మలేరియాని నిర్మూలించాలనే లక్ష్యంతో పనిచేస్తు న్నామని తెలంగాణ రాష్ట్రం మరియు మహబూబా బాద్ జిల్లాలో మలేరియా వ్యాధిని తగ్గించడంలో గణనీయమైన ప్రగతిని సాధించిందనీ తెలిపారు. 2030 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలనకై నిబద్ధతగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.

దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియాసిస్, డెంగీ, మెదడు వాపు, చికును గున్యా, జికా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయనీ మన ఇల్లు మరియు పరిసరాలలో సాధారణంగా అనాఫిలస్, క్యూలెక్స్ ఈడిస్, మాన్సోనియా దోమలు పెరుగుతాయనీ అన్నారు.

జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణకు సహకరించి, దోమల బారినుండి కాపాడుకోవటమే కాక దోమల వలన వ్యాపించు వ్యాధుల నుండి తప్పించుకోవాలని ఇంటి లో గాని, ఇంటి ఆవరణలోగాని నీళ్ళ కుండీలు, బావుల మీద దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ కనీసం వారానికొకసారి నీరు నిలువ చేసే పాత్రలను ఖాళీ చేయాలనీ, డ్రైడే ను పాటించాలనీ ఇంటి ఆవరణలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు ఇంటిపై ఉన్న ఓవర్హెడ్ ట్యాంకుల పైన దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ, సెప్టిక్ ట్యాంక్ గొట్టం, గ్యాస్ పైడ్లైన్ పైన పలుచని బట్ట చుట్టాలి. దీనివలన దోమల నివారణ జరుగుతుందనీ పేర్కొన్నారు .ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో, ఏఎన్ఎం,ఆశ మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రెడీట్ మలేరియా నిర్ధారణ పరీక్షల కిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, కురివి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీహరి, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు పురుషోత్తం గీత ఎంపీహెచ్ఇఓ కేఎల్ఎన్ స్వామి గౌస్, సూపర్వైజర్లు ఫయిముద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి సేవలు ప్రశంసనీయం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 25(తరంగాలు) ఖమ్మం : విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు.ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు.విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు .దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరఫున తొలివిడతగా రూ.50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు,జల్ది రామకృష్ణ,బైర్ల వెంకటేశ్వర్లు,శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

**కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి**



కాన్పూర్,ఏప్రిల్ 25 జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు–న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగీ.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

## భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి




పాలేరు ఆర్సీ,25 ఏప్రిల్ (తరంగాలు) : . భూసార పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. శుక్రవారం గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార ఆవస్యకతను గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో మాట్లాడుతూ రైతులంతా తమ భూముల పోషకవిలువలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షలతోనే సాధ్యమన్నారు. భూసార పరీక్షల అనంతరం భూమిలో ఏమిలోపం ఉందో ఆ మిశ్రమాన్ని అందించాలని కోరారు. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకొకసారి భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. భూసార పరీక్షలు చేసిన తరువాత ఏ ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుందని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాన్ని 15నిమిషాలలో విశ్లేషణ పత్రాన్ని రైతులకు అందిస్తామని తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ రైతులు డిజిటల్ యాప్ ద్వారా తమ సమస్యలకు సమాధానాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సాయిరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఐఫోన్ అసెంబ్లింగ్ కార్యకలాపాలనంతా భారత్‌కు మళ్లించే యోచనలో యాపిల్

చైనాపై అమెరికా విధిస్తున్న సుంకాలు భారత్‌కు ఆయాచిత వరంగా మారాయి. ఇప్పటివరకూ చైనా కేంద్రంగా తమ తయారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ బ్రాండ్స్ అన్నీ భారత్‌పై దృష్టి మళ్లిస్తున్నాయి. చైనాపై అమెరికా 145 శాతం సుంకం విధిస్తున్న నేపథ్యంలో ఐఫోన్ల తయారీదారు యాపిల్ ఆలోచనలో పడింది

చైనా నుంచి దిగుమతి చేసుకునే ఐఫోన్ల ఖరీదు అమెరికాలో భారీగా పెరగనుండటంతో ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. భారత్‌పై అమెరికా సుంకం కేవలం 26 శాతంగా ఉండటంతో ఇక్కడ ఐఫోన్ అసెంబ్లింగ్ కార్యకలాపాలను విస్తరించేందుకు రంగంలోకి దిగింది.



# భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వారాంతం(శుక్రవారం) రెడ్ లో ముగిశాయి. మార్కెట్లు నష్టాలతో ముగియడం వరుసగా ఇది రెండోరోజు. నేడు నిఫ్టీ 207.35 పాయింట్లు నష్టపోగా, సెన్సెక్స్ 588.90 పాయింట్లు పతనమైంది. అయితే, ఇవాళ ఐటీ స్టాక్స్ మెరుగ్గా రాణించడం విశేషం. ఐటీ మినహా, మిగతా అన్ని రంగాలలో.. మీడియా, మెటల్, పీఎస్ యూ, టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 2 నుంచి 3 శాతం క్షీణించాయి. బిఎస్ఈ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2.5 శాతం నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. లాభపడిన వాటిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఉన్నాయి.కొత్త డెరవేటివ్(ఆప్షన్) సిరీస్ మొదలైన మొదటి రోజు మార్కెట్లు బలహీనంగా ముగిశాయి. ప్రధానంగా భారత్ - పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా మార్కెట్లో నష్టాలు కనిపించాయి. ఇవాళ ఉదయం మార్కెట్లు మంచి గ్యాప్ అప్ తో ప్రారంభమైనప్పటికీ తర్వాత భారీ నష్టాలలోకి జారుకున్నాయి. నిఫ్టీ, సెన్సెక్స్ సెషన్ మొదటి అర్ధభాగంలో పదునైన క్షీణతను చూసింది. అయితే, కొన్ని హెవీవెయిట్ స్టాక్‌లు పుంజుకోవడంతో రెండవ సెషన్ కొంతమేర నష్టాలు తగ్గడానికి





సహాయపడింది.చివరికి, నిఫ్టీ ఇండెక్స్ 0.86% తగ్గి 24,039.35 వద్ద స్థిరపడింది. ఇవాళ అన్ని రంగాలు చాలా వరకు రెడ్‌లో ట్రేడ్ అయ్యాయి. రియాల్టీ, ఫార్మా, ఎనర్జీ టాప్ లూజర్‌లుగా నిలువగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సూచీలు రెండూ ఒక్కొక్కటి రెండు శాతం మించి నష్టాలతో ముగియడంతో బ్రాడర్ మార్కెట్లలో ఒత్తిడి మరింత స్పష్టంగా కనిపించింది. పెరిగిన భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెట్టుబడిదారులను రిస్క్-ఆఫ్ విధానాన్ని అవలంబించడానికి ఉసికొల్పింది. మరోవైపు మొన్నటి వరకూ సాగిన బుల్ ర్యాలీ తర్వాత మదుపర్లు లాభాల బుకింగ్‌కు చూడ్డంతో ఈ పరిస్థితి ఎదురైంది.

# యూఎస్ తో ట్రేడ్ డీల్ చేసుకునే ఫస్ట్ కంట్రీ ఇండియానే




అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసే మొదటి దేశం భారత్ కావచ్చని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ అన్నారు. ఇండియాలో దేశీయ వినియోగం బాగా పెరుగుతుండటంతో దేశ ఆర్థిక వ్యవస్థ మంచిగా పురోగమిస్తుందని.. ఇండి యా - యూఎస్ మధ్య పూర్తి స్థాయి ట్రేడ్ డీల్ త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసే మొదటి దేశం భారతదేశం కావచ్చని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ అన్నారు. ఇండియాలో దేశీయ వినియోగం బాగా పెరుగుతుండటంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మంచిగా పురోగమిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ మూలధన వ్యయం.. అలాగే పన్నుల సంస్కరణలు ప్రైవేట్ పెట్టుబడుల పెరుగు దలకు దోహదపడ్డాయని.. ఫలితంగా భా రత ఆర్థిక వ్యవస్థ వేగంగా పురోగ మిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య చర్చలు పూర్తి ఆశాజనకంగా ఉన్నా యని పేర్కొన్న బెసెంట్.. వాషింగ్టన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చు కోవడం ద్వారా అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన రెసిప్రోకల్ టారిఫ్స్ (పరస్పర సుంకాలు)ను నివారించడానికి న్యూఢిల్లీ ప్రయత్నిస్తోందని ఆయన అన్నా రు. “భారతీయులతో ఒప్పందం కుదుర్చు కోవ డం చాలా సులభం” అని చెప్పిన బెసెంట్.. పరస్పర సంఘీభావంతో రంగా ల వారీగా సుంకాల విషయంలో ఇరు దేశాలు ముందుకెళ్తాయని చెప్పారు.

# సచిన్ కొడుకు మరో క్రిస్ గేల్?



అవుతాడు యువరాజ్ సింగ్ తండ్రి యోగ్?రాజ్ సింగ్

క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్ వారసుడు అర్జున్ తెందూల్కర్? ఇండియన్ జెర్సీలో ఆడితే చూడాలని చాలా మంది ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే దానికి ఇంకొంత సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్?రాజ్ సింగ్ అర్జున్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. అర్జున్ బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తూ, యువరాజ్ దగ్గర శిక్షణ పొందితే మరో క్రిస్ గేల్ అవుతాడని యోగరాజ్ చెప్పాడు. డొమెస్టిక్ క్రికెట్ ఆడేందుకు అర్జున్ గోవాకు వెళ్లే ముందు తన వద్ద శిక్షణ పొందాడని యోగరాజ్ వెల్లడించాడు. అర్జున్ తన దృష్టిని బౌలింగ్ నుంచి బ్యాటింగ్‌కు మార్చాలని సూచిస్తున్నాడు. ‘నేను అర్జున్‌కు బౌలింగ్‌పై తక్కువ దృష్టి పెట్టి, బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేయమని చెప్పాను. సచిన్‌కి చాలా సన్నిహితుడైన యువరాజ్ అర్జున్‌కి కేవలం మూడు నెలలు శిక్షణ ఇస్తే అతడు మరో క్రిస్ గేల్‌గా మారగలడని నాకు నమ్మకం ఉంది’ అని యోగ్?రాజ్ తెలిపాడు.‘కొన్నిసార్లు బౌలర్లు స్ట్రెస్ ఫ్రాక్చర్లు వంటి దీర్ఘకాలిక గాయాలతో ఇబ్బంది పడతారు. ఇది వారి బౌలింగ్ చేసే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. అలాంటి సందర్భాల్లో బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం వల్ల ఆటగాడికి క్రికెట్‌లో రెండో అవకాశం లభిస్తుంది. ఇప్పుడు స్టార్ బ్యాటర్?గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ ఒకప్పుడు బౌలర్‌గా మాత్రమే చూసింది“కానీ యువరాజ్ అతని రికార్డులను చూసినప్పుడు అభిషేక్ ఆ సమయంలో అప్పటికే 24 సెంచరీలు చేశాడు. యువీ నాతో అభిషేక్‌ని చూడమని చెప్పాడు. కొంతమంది తమ సొంత కెరీర్‌పై దృష్టి పెట్టడం కంటే అసూయతో తప్పుడు సమాచారం ఇస్తారు. అభిషేక్ శర్మ విషయంలో అదే జరిగింది’ అని యోగరాజ్ తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో అర్జున్ ముంబయి ఇండియన్స్ (%వీ×%) స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అర్జున్‌ను మొదట 2021లో ముంబయి కొనుగోలు చేసింది. కానీ గాయం కారణంగా ఆ సీజన్‌కు దూరమయ్యాడు. చివరికి 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఐదు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఒక ఇన్నింగ్స్‌లో 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు.

# అరుదైన ఘనత ముంగిట ధోనీ..

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరఫున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరఫున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరఫున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు




చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శు క్రవారం మ్యాచ్ అటు ఎస్ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం



లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

## ఆ నలుగురంటే నాకు చాలా భయం

మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ చ్చామా.. బాదామా.. వెళ్లామా.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహం ఇదే. అదే ఆ జట్టును గతేడాది ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చింది. కానీ ఈ సారి అంచనాలు తారుమరయ్యాయి. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అంచనాలను అందుకోలేకపోతోంది. 200 స్కోరు కూడా కొట్టలేక కష్టపడుతోంది. పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను కూడా సంక్లిష్టం చేసుకుంది. ఇంకా చెప్పాలంటే అత్యుత్తమం నుంచి అథఃపాతాళానికి పడిపోతోంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టు అగ్రెస్సివ్ క్రికెట్



గురించి మాట్లాడాడు. ఆటగాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు.”మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం. ట్రైనింగ్, వార్మప్ మ్యాచుల్లో మమ్మల్ని బాగా ఇంప్రెస్ చేశాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సిక్సులను వేగంగా బాదగలడు. స్పిన్నర్లపై అయితే విరుచుకుపడతాడు. అతడు ఆడే షాట్లు అద్భుతంగా ఉంటాయి.” జట్టులోని యంగ్ స్టర్స్‌తో కలిసి ఆడుతోన్న అనుభవం గురించి మాట్లాడుతూ.. “ముందుగా వాళ్లను నేను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. వాళ్లు ఏఏ పరిస్థితుల్లో ఎలాంటి ప్రదర్శన చేయగలరో గమనిస్తాను. అనికేత్ వర్మ, ఇషాన్ కిషన్ అటాకింగ్ స్టైల్ ఆడతారు. మ్యాచును కంట్రోల్ చేస్తారు.””మా జట్టులోని చాలా వరకు ఆటగాళ్లు అటాకింగ్ క్రికెట్ ఆడతారు. తొలి మ్యాచులో 280 స్కోరు చేశారు.

జాతీయ దిన పత్రిక
RNI. TELTEL/2022/83463
తరంగాలు
Tharangalu Daily News Paper
శనివారం 26-4 -2025

# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.









# హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని.

దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు



సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర

కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-oదో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే




మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది.


# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెరట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



# వారెవ్వా.. డిజిటల్ కండోమ్ యాప్..

## ఎలా పని చేస్తుందో తెలిస్తే దిమ్మతిరిగిపోద్ది!!



ప్రజలు ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్‌ను విడిచిపెట్టి ఉండలేకపోతున్నారు. ఎక్కడికి వెళ్లినా మొబైల్ తీసుకెళు_న్నారు. స్మార్ట్‌ఫోన్లలో కెమెరాలు మైక్స్ ఉండటం వల్ల వారి ప్రైవసీకి భంగం కలిగే అవకాశం ఉంటుంది.

ఎవరైనా డివైజ్‌ను హ్యాక్ చేస్తే, వాటి కెమెరాల ద్వారా యూజర్ల ఇంటిమేట్ మూమెంట్స్ రికార్డ్ చేయవచ్చు. ఇతరులతో సన్నిహితంగా ఉన్న సందర్భాలను రికార్డ్ చేసి బెదిరించవచ్చు. అయితే అలాంటి ప్రమాదాల్లో పడకుండా మొబైల్ యూజర్లను కాపాడేందుకు తాజాగా జర్మనీ-బేస్డ్ సెక్సువల్ వెల్నెస్ బ్రాండ్ "బిల్లీ బాయ్" కొత్తరకమైన యాప్‌ను తీసుకొచ్చింది. దీన్నే 'డిజిటల్ కండోమ్ యాప్ (%ణఙఅస్త్రఖ్యుశ్రీ జశీఅఎశీఎ ాూజూజూ%)' అని లేదా 'క్యామ్‌డామ్' అని కూడా అంటున్నారు.డిజిటల్ కండోమ్ యాప్, యూజర్లు ప్రియమైన వారితో రొమాంటిక్‌గా గడుపుతున్నప్పుడు వారి ప్రైవసీని కాపాడుతుంది. ఈ యాప్ చాలా యూనిక్, వెరైటీగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

### ఎలా పని చేస్తుంది?

ఈ యాప్ యూజర్ల ఫోన్‌లోని కెమెరా, మైక్‌ను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేస్తుంది. అంటే ఎవరూ వీడియోలు, ఆడియోలు రికార్డ్ చేయలేరు. వారి లైఫ్ లో ఏం జరుగుతుందో మొబైల్ ఫోన్ల ద్వారా అసలే తెలుసుకోలేరు. ఈ యాప్ వల్ల యూజర్ల ప్రైవేట్ కన్వర్జేషన్లు ఎవరికీ తెలియకుండా ఉంటాయి. ఈ స్పెసిఫికేషన్ల కారణంగా, కొంతమంది ఈ అప్లికేషన్ ఒక గొప్ప ఇన్నోవేషన్ అని పేర్కొంటున్నారు. మరికొంతమంది మాత్రం ఒక పనికిరాని యాప్ అని తిట్టిపోస్తున్నారు.ఫోన్‌లో చాలా పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఉంటుంది కాబట్టి, ప్రైవేట్, ఇంటిమేట్ మూమెంట్స్‌కి సంబంధించినవి సురక్షితంగా ఉండాలి అని బిల్లీ బాయ్ సంస్థ చెబుతోంది. ఈ 'డిజిటల్ కండోమ్ యాప్'ను వాడటం చాలా ఈజీ అని పేర్కొంది.

ఇలా వాడండి..!

ఈ యాప్‌ను వాడటం చాలా సులభం. ముందుగా యాప్ ఓపెన్ చేసి, స్క్రీన్‌పై కనిపించే వర్చువల్ బటన్‌పై స్వైప్ చేయాలి. అంతే, ఫోన్‌లోని కెమెరా, మైక్ ఆటోమేటిక్‌గా ఆఫ్ అవుతాయి. పార్ట్‌నర్ కెమెరాను మళ్లీ ఆన్ చేయాలని ప్రయత్నిస్తే, యాప్ వెంటనే అలారం మోగిస్తుంది. అంటే ఎవరైనా యూజర్ ప్రైవసీని భంగపరచాలని ప్రయత్నిస్తే వారికి వెంటనే తెలుస్తుంది. ఈ యాప్ ప్రైవసీని కాపాడటంతో పాటు, ఏదైనా సమస్య వస్తే యూజర్‌కు ఒక వార్నింగ్ కూడా ఇస్తుంది.

### వరల్డ్ ఫేమస్

బిల్లీ బాయ్ సంస్థ ప్రకారం, ఈ యాప్‌ను ప్రపంచంలో 30 కంటే ఎక్కువ దేశాల్లో వాడుతున్నారు. ప్రస్తుతం ఇది ఆండ్రాయిడ్ ఫోన్లకు మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే %ఱూూ% ఫోన్లకు కూడా దీన్ని తీసుకురానున్నారు. ఈ డిజిటల్ కండోమ్ యాప్ ప్రైవేసిని కాపాడటంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ప్రైవసీ, సేఫ్టీని కాపాడటంతో పాటు, ప్రియమైన వారితో సమయం గడుపుతున్నప్పుడు ఎలాంటి భయం లేకుండా ఉండేలా చేస్తుంది. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇలాంటి యాప్స్ తప్పకుండా వాడాలని సైబర్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అయితే యాప్‌కి ఇచ్చే పర్మిషన్స్‌పై కచ్చితంగా దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

## ఉద్యోగులకు టీ, కాఫీ నిలిపివేత!



ప్రముఖ సెమీకండక్టర్ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ తమ ఉద్యోగులకు అందిస్తున్న ఉచిత సర్వీసులను నిలిపేసినట్లు ప్రకటించింది. పని ప్రదేశాల్లో సిబ్బందికి అందించే టీ, కాఫీ సేవలను ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది. ఈ పరిణామంతో సంస్థలో పని చేస్తున్న మరింత మంది తమ కొలువులను కోల్పోయే ప్రమాదం ఉందని ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇజ్రాయెల్‌లోని ఇంటెల్ కంపెనీ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు టీ, కాఫీ, పండ్లు వంటి సర్వీసులను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. కాస్ట్‌కటింగ్ పేరిట ఇప్పటికే దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు కొలువుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రకటనతో కంపెనీ పరిస్థితిపై ఆందోళనలు ఎక్కువవుతున్నాయి. ఉద్యోగులకు కాంప్లిమెంటరీగా అందించే కాఫీ, టీ, పండ్లకు పెద్దగా ఖర్చవ్వదు. అలాంటిది సంస్థ వాటిని అందించేందుకు కూడా ఇంతలా ఆలోచిస్తుందంటే పరిస్థితి ఎలా ఉందనే విషయంపై ఉద్యోగులు ఆలోచనలో పడ్డారు. రానున్న రోజుల్లో మరింత మందికి లేఆఫ్స్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. ఇప్పటికే కంపెనీలోని మొత్తం శ్రామికశక్తిలో 15 శాతానికిపైగా ఉద్యోగులను కాస్ట్‌కటింగ్ పేరిట లేఆఫ్స్ పేరుతో తొలగించారు. కొత్తగా మళ్లీ ఉద్యోగుల తొలగింపునకు సంబంధించిన లేఖలను జారీ చేయడానికి మేనేజర్లు సమావేశాలను షెడ్యూల్ చేసినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. ఈ వారం నుంచి తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని చెబుతున్నారు. ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ప్యాకేజీలను సైతం అందించే యోచనలో ఉన్నట్లు చెప్పారు.

### గూగుల్ 'షాడో క్యాంపెయిన్'!

ఇదిలా ఉండగా, సిస్కో కంపెనీ సుమారు 6000 మంది ఉద్యోగులను తొలగించే పనిలో ఉంది. ఈ సంఖ్య కంపెనీ మొత్తం ఉద్యోగులలో 7శాతంగా ఉంది. సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ మీద దృష్టిపెట్టాలని యోచిస్తోంది. ఇది కంపెనీని అభివృద్ధి మార్గంలో నడిపించడానికి సహాయపడుతుందని సంస్థ సీఈఓ చక్ రాబిన్స్ గతంలో వెల్లడించారు. ఐబీఎం కంపెనీ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ కార్యకలాపాలను చైనా నుంచి ఉపసంహరించుకున్న తరువాత సుమారు 1000 మంది కంటే ఎక్కువ ఉద్యోగులను తొలగించింది. జర్మన్ చిప్ తయారీ సంస్థ ఇన్ఫినియన్ కూడా 14000 మందిని తొలగించనున్నట్లు సమాచారం. ఇదే బాటలు డెల్, షేర్‌చాట్ వంటి దిగ్గజాలు కూడా అడుగులు వేస్తున్నాయి.

## ఖరము పాలు.. ఖర్మ ఖర్మ



'గంగిగోవు పాలు గరిటెడైనను చాలు.. కడివెడైననేమి ఖరము పాలు' అన్న వేమన పద్యాన్ని చిన్నప్పుడు మనం చదువుకున్నాం. అయితే.. 'లీటరైన చాలు ఖరము పాలు.. బిందెడైననేమీ గేదెపాలు' అంటూ తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి తెలుగు రాష్ట్రాల్లో వందలాది మందికి కోట్లాది రూపాయలు మోసం చేశాడు. గాడిద పాలతో భారీ లాభాలు వస్తాయని, కాస్మోటిక్స్, ఫేస్‌క్రీమ్ కోసం వాడతారంటూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి ఏపీ, తెలంగాణలో వందలాది మందిని బుట్టలో వేసుకున్నాడు. భారీ ధరకు పాలు కొనుగోలు చేస్తానని ఆశ చూపి, వారితో గాడిదలు కొనిపించాడు. పాలు నిల్వ ఉంచేందుకు హై కెపాసిటీ ఫ్రీజర్లు, ఫ్రాంచైజీలు అంటూ ఒక్కొక్కరి నుంచి లక్షలాది రూపాయలు గుంజేశాడు. చివరకు ముఖం చాటేశాడు. ఇప్పుడు వాటిని ఏం చేయాలో పాలుపోక బాధితులు లబోదిబో అంటున్నారు. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి తిరునల్వేలి జిల్లా ముక్కుడల్ గ్రామంలో డాంకీ ఫారమ్ పెట్టాడు. యూ ట్యూబ్‌లో వీడియోలు చేస్తూ, లీటరు గాడిద పాలను 1600 నుంచి 1800 రూపాయలకు కొంటానంటూ పలువురికి ఎర వేశాడు. తనకు వచ్చిన ఆర్డర్లకు తగినట్టు తన దగ్గరున్న గాడిదలతో పాలు సరఫరా చేయలేక పోతున్నామని, ఎవరైనా సప్లై చేస్తే తీసుకుంటామని, నెలకు కనీసం లక్షన్నర వరకూ సంపాదించుకోవచ్చంటూ ఆశ పెట్టాడు. తన యూట్యూబ్ చానల్ వీక్షకులకు ఫోన్లు చేసి మేలుజాతి గాడిదలు కొనుగోలు చేస్తే మంచి లాభాలు వస్తాయని గేలం వేశాడు. 2022, 2023లో విల్లుపురంలో డాంకీ సెమినార్లు పెట్టాడు. ఒక్కో గాడిదకు కనీస ధర 90 వేలు, మేలు రకమైతే లక్షన్నర వరకూ తీసుకుని విక్రయించాడు. గాడిద పాలు గంటకు మించి నిల్వ ఉండవని, సేకరించేందుకు 24 గంటలకు పైగా పడుతుందని చెప్పి హై కెపాసిటీ ఫ్రీజర్లు కొనాలంటూ 75 వేల నుంచి లక్షన్నర వరకూ వసూలు చేశాడు. తిరునల్వేలి నుంచి ప్రత్యేకంగా తయారు చేయించి పంపించాడు. కొందరు గాడిదలకు గడ్డి పెంచేందుకని ఏకంగా పొలాలు లీజుకు తీసుకున్నారు. అక్కడే షెడ్లు నిర్మించి నెల జీతాలిచ్చి పనోళ్లను నియమించుకున్నారు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పదుల సంఖ్యలో తమిళనాడు వ్యక్తి వలలో పడ్డారు. మొదట్లో పది, పాతిక మంది ఉన్నప్పుడు పాలను కొనుగోలు చేసి లీటరుకు 1600 నుంచి 1800 చెల్లించాడు

ఏపీతో పాటు తెలంగాణకూ ఈ వ్యాపారం పాకింది. దీంతో ఫ్రాంచైజీలు ఇస్తానంటూ ఒక్కొక్కరి నుంచి ఐదు లక్షల రూపాయల చొప్పున తీసుకున్నాడు. ఇలా రెండు రాష్ట్రాల్లో సుమారు 350 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ధనికుల పిల్లలు ఫ్రాంచైజీలు తీసుకుని, పాల విక్రయాలు ప్రారంభించారు. ఆ తర్వాతే అసలు కథ ప్రారంభమైంది. పాలను సేకరించిన తమిళనాడు వ్యక్తి తనకు పైనుంచి బిల్లులు రాలేదంటూ వారికి పెండింగ్ పెట్టాడు. పాల నిల్వలు పెరిగి పోవడంతో ఫ్రాంచైజీలు తీసుకున్నవారు ఫోన్లు చేస్తున్నా ఎత్తకుండా ముఖం చాటేశాడు. కొత్త నంబర్‌తో ఫోను చేస్తే 'నేనూ నష్టపోయా.. నాతో అగ్రిమెంటు చేసుకున్న ఫార్మా పరిశ్రమ పాలు కొనట్లేదు' అంటూ బాంబు పేల్చాడు. మోసపోయామని గుర్తించిన ఫ్రాంచైజీ నిర్వాహకులు గాడిదలను మేపలేక, పనోళ్లకు జీతాలు ఇవ్వలేక వాటిని రోడ్డుపైకి వదిలేయడంతో ఎటో వెళ్లిపోయాయి. ~~ఫ్రీజర్లకు కరెంటు బిల్లులు ఎలా చెల్లించాలో దిక్కు~~ తెలియక కొందరు వందల లీటర్ల పాలు పారబోశారు.

## చిక్కే.... 'సిస్ట్'ర్స్... జాగ్రత్త!



మహిళల్లో సాధారణంగా గర్భసంచి పక్కనే ఉండే ఓవరీస్‌లో లేదా వారి ప్రత్యుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన అవయవాల్లో... రకరకాల సిస్ట్‌లు కనిపిస్తుంటాయి.సిస్ట్ అంటే నీరు లేదా నీటి వంటి ద్రవపదార్థంతో నిండి ఉన్న సంచి అని అర్థం. మహిళల్లో ఇలా సిస్ట్‌లు కనిపించడం మామూలే. సాధారణంగా కనిపించే కొన్ని రకాల సిస్ట్‌ల గురించి ప్రాథమిక అవగాహన కోసం... ఈ కథనం.ఫాలిక్యులర్ సిస్ట్: అండం విడుదల సమయంలో కనపించే సిస్ట్ ఇది. పీరియడ్స్ తరువాత ఐదు లేదా ఆరు రోజుల నుంచి క్రమంగా సైజ్ పెరుగుతూ ?ోతుంది. సాధారణంగా 2 నుంచి 2.2 సెం.మీ. సైజ్‌కు చేరాక... మహిళల్లో అండం విడుదల జరిగాక కనుమరుగవుతుంది.కార్పస్ ల్యుటియల్ సిస్ట్: అండం విడుదలైన తర్వాత ప్రెగ్నెన్సీ వస్తే... ఆ పిండాన్ని స?ోర్టు చేయడానికి ఏర్పడే సిస్ట్ ఇది. సాధారణంగా ఈ సిస్ట్‌లు వాటంతట అవే కనుమరుగవుతాయి. ఎండోమెట్రియల్ సిస్ట్: రక్తంతో నిండి ఉండే ఈ సిస్ట్ ఎండోమెట్రియోసిస్ అనే కండిషన్‌లో కనపడుతుంది. ఈ సిస్ట్‌లు తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి. ఇవి క్రమంగా పెద్దదై కొన్నిసార్లు పలిగి?ోయే అవకాశం ఉన్నందున ఇటువంటి సిస్ట్‌లను ఇంజక్షన్ ద్వారా తాత్కాలికంగా పెరగకుండా చేయడంగానీ లేదా సర్జరీ ద్వారా తీసేవేయడం కానీ చేస్తుంటారు.

## రోజూ అదే టైమ్‌కు ఠంచనుగా వాంతులా? ఎందుకలా?!

కొందరికి అదే పనిగా వాంతులవుతాయి. అంతేకాదు... రోజూ అదే టైమ్‌కు అవుతాయి. ఒకవేళ వాంతులు కాని పక్షంలో... కనీసం వికారంగానైనా ఉండే అవకాశముంది. వాంతులై కొన్ని గంటలు గడిచాకే హాయిగా అనిపిస్తుంటుంది.చిత్రంగా మళ్లీ ఆ మర్నాడు మళ్లీ అదే టైమ్‌కు వాంతులు కావడం మొదలవుతుంది! క్రితం రోజు ఎంత సేపు అయ్యాయో, ఆ మర్నాడు సైతం అంతే సేపు అవుతుంటాయి!. విచిత్రమైన ఈ జబ్బు పేరు... 'సైక్లిక్ వామిటింగ్ సిండ్రోమ్'. సంక్షిప్తంగా సీవీఎస్ అంటారు.చిన్నపిల్లల్లో ఇది మరీ ఎక్కువ. పెద్ద వయసు వాళ్లలోనూ కొందరిలో ఈ సమస్య కనిపిస్తుంటుంది. సాధారణంగా ఈ 'సీవీఎస్'తో పాటు కడుపునొప్పి, తలనొప్పి, మైగ్రేన్ కూడా కనిపించే అవకాశాలెక్కువ. దీనికి నిర్దిష్టమైన చికిత్స ఏదీ లేదుగానీ... వాంతుల వల్ల తగ్గి?ోయిన / దేహంలోంచి వెళ్లిపోయిన లవణాలను భర్తీ చేసేందుకు సెలైన్ ఎక్కించాల్సి ఉంటుంది.



# నల్లమాడలో ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి వర్ధంతి



సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడలో స్వాతి క్లినిక్ యందు డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వర్ధంతి నిర్వహించడం జరిగింది. పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూల మాలలు వేసి కాయ సమర్పించి వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబ గారి ని ఆదర్శంగా తీసుకోవాలని, సేవే మార్గం శాంతి స్వరూపం సత్య సాయి బాబా గారే అని వారి సేవలు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. డాక్టర్ నాగభూషనాయుడు ఈ సందర్భంగా తెలియజేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో బాబా గారి జన్మించడం మనం చేసుకున్న పుణ్యమని వారి ఆశీస్సులు వల్ల పుట్టపర్తి ప్రజలే ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని బాబా గారి కోరిక అని, బాబా గారి ప్రసంగాలు, ప్రవచనాలు,పుట్టపర్తి లోనే ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారుబాబా గారి భక్తులు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారి ట్రస్ట్ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సత్యసాయి వాటర్స్ అనేక కార్యక్రమం జరుగుతున్నాయి. వారి సేవలు అమోఘం వారిని స్మరించుకుంటే మన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల నమ్మకం శ్రీ సాయిబాబా కృప వల్ల అందరికీ శుభాలు జరగాలని కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కె బయా రెడ్డి, డి హనుమంత రెడ్డి, పాల ఆంజనమ్మ, పి. క్రిష్టప్ప, చంద్ర నాయక్, పొరకల అభి, అరవింద బాబు, ఆర్టీసీ కండక్టర్ కుళ్లాయప్ప, నరసింహులు, కాటంరెడ్డి, శ్రీనివాసులు, శ్రావణి, గంగాధర్ రెడ్డి మరియు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా భక్తులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు,

# శరవేగంగా ఆర్ బి రోడ్డు పనులు




త్వరితగతిన రాజవోలు నుండి కేశవరం ఆర్ %&% బి రోడ్డు నిర్మాణం పూర్తి రాజానగరం మండలంలో రాజవోలు నుండి కేశవరం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణంలో భాగంగా కొండగుంటూరు, సంపత్ నగర్ గ్రామాల్లో జరుగుతున్న పనులను గురువారం గౌరవ స్థానిక శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ అధికారులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజవోలు నుండి కేశవరం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు అధికారులు మరియు కాంట్రాక్టుల తో కలసి పరిశీలించామని... త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి అందుబాటులో తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# రామచంద్రపురంలో ఈనెల 26, 27 తేదీల్లో జాబ్ మేళాలు...

## నిరుద్యోగాన్ని రూపుమాపే దిశగా మంత్రి సుభాష్ ప్రణాళిక..



అనంత బుల్లె టిన్ నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో రామచంద్రపురంలోని కెవిఆర్ హాస్పిటల్ వద్ద ఉన్న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు మంత్రివర్యులు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అమర్ రాజా కంపెనీ చిత్తూర్ లో పనిచేసే విధంగా టెన్త్, ఇంటర్, ఐటిఐ లలో పాస్ / ఫెయిల్ అయిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావాలని అని తెలిపారు. అభ్యర్థుల అర్హతను బట్టి 12- 24 నెలల శిక్షణ కాలంలో రూ.12,500 వేలు నుంచి 15 వేలు స్టైపండ్ తో శిక్షణ, శిక్షణానంతరం రూ.22 వేలు (సీటీసీ జీతం) ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు. అలాగే ఈనెల 27న హీరో మోటార్స్ కంపెనీ శ్రీ సిటీ, తడ గ్రామం, తిరుపతి జిల్లాలో ఆపరేటర్ గా పనిచేయుటకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ చదువుకుని, 18 నుంచి 27 ఏళ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. ఎన్నికైన అభ్యర్థులకు రూ.20 నుంచి 22 వేలు జీతం ఉంటుందని, వీరికి కూడా రవాణా, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలు కోసం సెల్ నెంబర్: 95154 81671 లో సంప్రదించాలని కోరారు.

# రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)

- ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వేత్తలు గుర్తింపు
- ఆవిష్కరణలు ఆలోచనలు ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి
- కలెక్టరేట్ లో తొలి ఆర్టీఐహెచ్ సభ్యులతో సమావేశం
- కలెక్టర్ పి ప్రశాంతి




ప్రతి ఒక్క ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రూపుదిద్దుకోవాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన, అందుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో “రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అండ్ స్పోక్స్ విధానం కార్యాచరణ లోనికి తీసుకొని రావడం కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, గ్రీన్ కోర్, ఓ ఎన్ జీ సీ, గెయిల్, ఇతర ఇన్నోవేటివ్ ఏజెన్సీస్, ఎన్ ఐ టిఏ, జేఎన్టియూ ఎక్స్పర్ట్ టీమ్స్, పారిశ్రామిక ప్రోత్సాహక కమిటి, ఇతర సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం “ కార్యాచరణ లక్ష్యంగా” గుర్తించిన వ్యక్తులకు పరిజ్ఞానాన్ని అందించే క్రమంలో, ఆలోచనల నుండి నూతన ఆవిష్కరణలు చేపట్టల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతలో మార్గదర్శకులను అనుసరించి, పారిశ్రామిక ప్రగతి, తద్వారా ఒక శక్తివంతమైన స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, ఎన్టీఆర్, తిరుపతి, అనంతపురం జిల్లాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ ఎమ్ సి కమిషనర్ ఆధ్వర్యంలో రెండు ఎకరాల స్థలం గుర్తించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్టీఐహెచ్ కమిటీ లో “గ్రీన్ కో “ నేతృత్వంలో వ్యవస్థీకరణ ప్రక్రియ పని చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. యువతను, ఆసక్తి ఉన్న రంగాల్లోని వ్యక్తులకు సరైన దిశా నిర్దేశం చేయడం, వారికి తగిన సాంకేతిక అందించాలని కోరారు. బోర్డ్ కమిటీ గవర్నింగ్ వ్యవస్థ కు గ్రీన్ కో ముఖ్య కార్యనిర్వహణ అధికారి/ ప్రమోటర్ గా వ్యవహరిస్తారని , సహ ఎగ్జిక్యూటివ్ విధానంలో సహ ప్రమోటర్ గా ఓ ఎన్ జీ సీ, గెయిల్, అవంతి తదితరులు, ఎక్స్పర్ట్ టీమ్ సభ్యులుగా ఎన్ ఐ టి (జె ఎన్ టి యూ) , జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, వ్యవహరిస్తారని తెలిపారు. జాతీయ మరియు ప్రపంచ ఉత్తమ పద్ధతులను ఉపయోగిస్తూ స్థానికం గా ఉన్న అవకాశాలు . దాని ప్రగతిశీల దృక్పథంతో, వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందుకు సంబంధించి జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వైద్యం, ఎడ్యుకేషన్, పెట్టుబడులు ఇతర అవసరాల కోసం డబ్బులు వెచ్చించడం లో చూపే శ్రద్ధ పారిశ్రామిక ప్రగతి విధానంలో అనుసరించడం పై ప్రజల్లో చైతన్యం లేదని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఆదిశలో ఔత్సాహిక పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందేందుకు దిశా నిర్దేశం, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు మార్గదర్శకత్వం వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. సాంకేతిక పురోగతి, మార్కెట్ మార్పులు మరియు స్టార్ట్-అప్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాల నుండి ఉత్పన్నమయ్యే అవకాశాలను ఉపయోగించుకోవడానికి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఐదు ప్రాంతీయ స్పోక్స్‌లను స్థాపించే క్రమంలో రాజమహేంద్రవరం లో హబ్ ఏర్పాటు చేసే క్రమంలో తొలి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పరస్పర ఆలోచనలు పంచుకోవడం , సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0) 2024-2029 ప్రారంభించడం జరిగిందన్నారు. రతన్ టాటా హబ్ మరియు పాలసీలో ఊహించిన స్పోక్స్ కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%=×=%) ఏర్పాటు కోసం కార్యాచరణ మార్గదర్శకాలను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చెయ్యడం పై సమిష్టి కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఇందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. “ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త” లక్ష్యాన్ని సాధించడానికి దీర్ఘకాల దృష్టితో రూపొందించబడ్డాయని , అత్యాధునిక సమాచార సాంకేతికతలు మరియు ప్రారంభ మరియు ఆవిష్కరణ సంస్కృతిని సక్రమంగా ప్రభావితం చేస్తాయన్న ఆశాభావాన్ని కలక్టర్ వ్యక్తం చేశారు. జిల్లా

# మరణించిన పెన్షన్ దారులకు భాగస్వామికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు

-- 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య మరణాలు జరిగిన పురుష పెన్షనర్ల భాగస్వాములకు

లిలి జిల్లా వ్యాప్తంగా ఉన్న 3408

- కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం01.12.2023 నుండి 31.10.2024 వరకు మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల వివరాలు, పెన్షనర్ల మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసేందుకు పోర్టల్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

ఇటీవల అమరావతి లో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా నవంబర్ తర్వాత మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ నెల కంటే ముందు మరణించిన వారి పెన్షనర్ల జీవిత భాగస్వామి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ప్రతి వారం నిర్వహించే పిజి ఆర్ఎస్ లో వితంతు, జీవిత భాగస్వామి పెన్షన్ కోసం అర్జీలు స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అర్హత కలిగిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వారికి సమీపంలో ఉన్న సచివాలయం సిబ్బంది సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం 1.12.2023 నుంచి 31.10.2024 మధ్య మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వివరాలు అప్లోడ్ చేయడం కోసం పోర్టల్ అందుబాటులో ఉంచినట్లు తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమీపంలోని సచివాలయం సిబ్బంది ద్వారా దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. పి జి ఆర్ ఎస్, ఇతర విధానాలలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి ఆయా అర్జీదారుల ద్వారా దరఖాస్తు చేసుకునేలాగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



# పహల్గాం దగ్గర పర్యాటకులపై దాడి హేయనీయం

-ఉగ్రవాదంపై కలసికట్టుగా మనమంతా పోరాడాలి
-ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కి బుద్ధిచెప్పాలి : ఉల్లం రవి

రాజమహేంద్రవరం, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం దగ్గర పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని, ఇది ముమ్మాటికీ పిరికిపందల చర్య అని ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు ఉల్లం రవి తీవ్రంగా ఖండించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం అమానుషమన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ పౌరులందరం కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, ఉగ్రవాదానికి వత్తాసు పలుకుతున్న పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయినవారి ఆత్మకు శాంతి కలగాలని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

